పక్కాగా జగనన్న ఆరోగ్య సురక్ష

• కమిషనర్ వికాస్ మర్మత్


మాట్లాడుతున్న వికాస్ మర్మత్

నెల్లూరు (బారకాసు) / నెల్లూరు (వీఆర్సీ సెంటర్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ వికాస్ మర్మత్ కోరారు. నగరంలోని కపాడిపాళెం, రాజాగారివీధి, జనార్దన్‌రెడ్డి కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమాన్ని సచివాలయాల పరిధిలో పక్కాగా నిర్వహించాని, వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అధికారులు, సచివాలయ కార్యదర్శులు పర్యవేక్షించాలని సూచించారు. శిబిరాల్లో వైద్య సేవలతో పాటు మందులను ఉచితంగా అందజేస్తున్నారని వివరించారు. జనార్ద న్‌రెడ్డికాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో 429 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. నేత్ర సంబంధిత పరీక్షలను 187 మంది చేయించుకోగా, 85 మందికి కళ్లద్దాలను అందజేశారు. 35 మందికి శస్త్రచికిత్సలు అవసరమని నిర్ధారించారు. లక్ష్మీమానస, జయంతి, దేశ్‌కుమార్, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ శర్మద, ఎంహెచ్‌ఓ వెంకటరమణ, టీపీఆర్వో ప్రసాద్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత బాలశంకర్‌రెడ్డి, కార్పొరేటర్లు దేవరకొండ సుజాత, సఫియాబేగం, కార్పొరేషన్ కో ఆప్షన్ సభ్యుడు జమీర్ అహ్మద్, నేతలు ముజీర్, బాగి వెంకటరమణ, వెంగళ్‌రెడ్డి, నాగరాజు, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రూరల్ ఇన్‌చార్జి ఎంపీడీఓ శైలేంద్రకుమార్ పేర్కొన్నారు. గొల్లకందుకూరులోని గ్రామ సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని కార్యక్రమాన్ని చేపట్టారని వివరించారు. వైద్యులు బలరామ్‌నాయక్, రవీంద్రనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


గొల్లకందుకూరులో..

భూ సేకరణ పనులను వేగవంతం చేయండి


మాట్లాడుతున్న మేకపాటి విక్రమ్‌రెడ్డి

• ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

నెల్లూరు(దర్గామిట్ట) : ఆత్మకూరు, ఉదయగిరికి సాగు, తాగునీటిని అందించే హైలెవల్ కెనాల్ పనుల్లో భాగంగా మర్రిపాడు మండలం పడమటినాయుడుపల్లి వద్ద చేపడుతున్న భూసేకరణను వేగవంతం చేయాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదేశించారు. భూసేకరణ విభాగ సర్వేయర్, డిప్యూటీ తహసీల్దార్లు, ఆయా గ్రామాల రైతులతో సమీక్ష సమావేశాన్ని నగరంలోని తన క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఆయన నిర్వహించారు. పడమటినాయుడుపల్లి వద్ద భూసేకరణ పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది అవసరమని అధికారులు తెలియజేయగా, వెంటనే జేసీకి ఎమ్మెల్యే ఫోన్ చేశారు. భూసేకరణకు సంబంధించి అధికారులను డిప్యుటేషన్‌పై నియమించి పనులు వేగంగా జరిగేలా చూడాలని కోరారు. వెంటనే అధికారులను నియమించి పనులు వేగంగా జరిగేలా చూస్తామని జేసీ హామీ ఇచ్చారు. పడమటినాయుడుపల్లి వద్ద ఐదు భూసేకరణ రీచ్‌లు ఉన్నాయని.. రాపూరు, ఆత్మకూరు మండలాలకు చెందిన అధికారులు వాటిని పర్యవేక్షిస్తున్నారని ఎమ్మెల్యేకు తెలిపారు. బాధిత రైతుల నుంచి ఇద్దరు చొప్పున అధికారులతో సమన్వయం చేసుకొని భూసేకరణ పనులు వేగవంతంగా జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కలెక్టర్‌తో సమీక్ష సమావేశాన్ని ఈ నెల 23న నిర్వహించనున్నామని, పనుల పురోగతిని వివరించాలని పేర్కొన్నారు. ఎలాంటి అంతరాయం లేకుండా హైలెవల్ కెనాల్ ఫేజ్ – 2 పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.

క్లుప్తంగా

హక్కుల పరిరక్షణకు కృషి


మాట్లాడుతున్న వాణి

నెల్లూరు సిటీ: మానసిక వైకల్యం కలిగిన వ్యక్తుల హక్కుల పరిరక్షణకు కృషి చేయడంతో పాటు వారికి అండగా నిలుస్తామని లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ వాణి పేర్కొన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భవనంలో మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ఎలాంటి ఇబ్బందులు కలిగినా లీగల్ సెల్ సర్వీస్ అథారిటీని సంప్రదించాలని సూచించారు. మేనేజింగ్ కమిటీ సభ్యుడు దాసరి రాజేంద్రప్రసాద్, ప్రిన్సిపల్ గుర్నాథరావు, వైస్ ప్రిన్సిపల్ ఉమా తదితరులు పాల్గొన్నారు.

మర్యాదపూర్వకంగా..



నెల్లూరు(దర్గామిట్ట): రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని నగరంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంకటగిరి ఇన్‌చార్జి నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా పలు రాజకీయ అంశాలపై చర్చించారు.

టైర్ల సంరక్షణలో జాగ్రత్తలు అవసరం


మాట్లాడుతున్న ఆదామ్ సాహెబ్

నెల్లూరు సిటీ: టైర్ల సంరక్షణకు తగు జాగ్రత్తలు పాటించాలని ఏపీపీటీడీ ఈడీ ఆదామ్ సాహెబ్, ఆర్‌ఎం శేషయ్య పేర్కొన్నారు. టైరు సంరక్షణ పక్షోత్సవాలను పురస్కరించుకొని ఆర్టీసీ కార్యాలయంలోని డిపో గ్యారేజీలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. టైర్లలోని గాలి ఒత్తిడిని వారంలో రెండు సార్లు పరిశీలించాలని సూచించారు. ఆర్టీసీ డిప్యూటీ సీఎంపీ శ్రీనివాసులురెడ్డి, వర్క్స్ మేనేజర్ షమీమ్, ఒకటి, రెండో డిపో మేనేజర్లు మురళీకృష్ణ, శివకేశవ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కాత్యాయని వ్రతం



నెల్లూరు(బృందావనం): నగరంలోని రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో కాత్యాయని వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో మంగళవారం నిర్వహించారు. దేవస్థాన ప్రధానార్చకుడు రఘురామ శర్మ, ఈఓ అర్వభూమి వెంకటశ్రీనివాసులు రెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మన్ రత్నం జయరామ్, సభ్యులు గూడంశెట్టి దొరబాబు, పెంచలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయుల కేంద్రంలో అన్నదానం



నెల్లూరు(బృందావనం): పాత మున్సిపల్ కార్యాలయంలోని పట్టణ నిరాశ్రయుల కేంద్రంలో అన్నదానాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రపంచ నిరాశ్రయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెప్మా సీఎంఎం కాంతయ్య హాజరయ్యారు. అనంతరం సేవలందించిన కేర్ టేకర్లను సత్కరించారు. ఏఆర్డీపీడీ సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి దాసరి సుందరం, మేనేజర్ మదన్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన రంగారెడ్డి



నెల్లూరు(దర్గామిట్ట): రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని నగరంలోని ఆయన నివాసంలో విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలపై మంత్రితో చర్చించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత పేర్నాటి కోటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

సీనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగోన్నతి


ఉత్తర్వులను అందజేస్తున్న ఆనం అరుణమ్మ

నెల్లూరు (పొగతోట): నగరంలోని జెడ్పీ కార్యాలయంలో జూనియర్ సహాయకుడిగా పనిచేస్తున్న హరిహారరెడ్డికి సీనియర్ సహాయకుడిగా పదోన్నతి కల్పించారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులను జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, సీఈఓ చిరంజీవి మంగళవారం అందజేశారు. పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్కాకుల పెంచలయ్య, రమేష్‌బాబు, శైలజ, మౌనిక, భీమిరెడ్డి, బాషా తదితరులు పాల్గొన్నారు.

కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నేడు


మాట్లాడుతున్న పెంచలయ్య

నెల్లూరు సిటీ: అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని సేవ్ ది గర్ల్ చైల్డ్, పీసీ అండ్ పీఎన్డీటీ యాక్ట్ ప్రాధాన్యంపై జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు, సమావేశాలను బుధవారం నిర్వహించాలని డీఎంహెచ్‌ఓ పెంచలయ్య పేర్కొన్నారు. ఈ మేరకు నగరంలోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో వైద్యాధికారులతో సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు.

15 నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు


ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ

నెల్లూరు(బృందావనం): కోదండరామపురంలోని మహాలక్ష్మి దేవస్థానంలో శరన్నవరాత్రి మహోత్సవాలను ఈ నెల 15 నుంచి 24 వరకు వేడుకగా నిర్వహించనున్నామని దేవస్థాన పాలకమండలి చైర్మన్ నరసింహం పేర్కొన్నారు. కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను పాలకమండలి సభ్యులతో కలిసి దేవస్థాన ప్రాంగణంలో మంగళవారం ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. 15వ తేదీ ఉదయం కలశస్థాపన, 20న సామూహిక కుంకుమ పూజ, రోజూ విశేష పూజలను నిర్వహించనున్నామని వెల్లడించారు.

క్రీడా దుస్తుల అందజేత



నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): జాతీయ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ సంతోష్ ట్రోఫీలో పాల్గొననున్న ఆంధ్రప్రదేశ్ సీనియర్స్ ఫుట్‌బాల్ జట్టుకు క్రీడా దుస్తులను నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఫుట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మలిరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడారు. నేషనల్స్‌లో ప్రాతినిధ్యం వహించనున్న రాష్ట్ర జట్టుకు నెల్లూరులో శిక్షణ ఇచ్చామన్నారు. మహారాష్ట్రలో గురువారం నుంచి నిర్వహించనున్న జాతీయ పోటీల్లో రాష్ట్ర జట్టు ఉత్తమ ఫలితాలను సాధించాలని కాంక్షించారు మేడికొండ కన్‌స్ట్రక్షన్స్ అధినేత పద్మమోహన్, డీఎస్‌ఏ చీఫ్ కోచ్ యతిరాజ్, ఫుట్‌బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వివిధ పార్టీల నేతలతో సమీక్ష



నెల్లూరు రూరల్: వచ్చే ఏడాది నిర్వహించనున్న సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకొని వివిధ రాజకీయ పార్టీల నేతలతో సమావేశాన్ని ఆర్డీఓ మలోల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. నగరంలోని ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఓటర్ల జాబితా సవరణలు, మార్పులు.. చేర్పులు తదితర అంశాలపై సమీక్షించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ జిల్లా అధ్యక్షుడు మంగళపూడి శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అదాలత్ రేపు


మాట్లాడుతున్న సోమశేఖర్‌రెడ్డి

నెల్లూరు(వీఆర్సీసెంటర్): ప్రత్యేక విద్యుత్ అదాలత్ కార్యక్రమాన్ని నగరంలోని విద్యుత్ భవన్‌లో ఏపీఈఆర్సీ ఆదేశాల మేరకు గురువారం నిర్వహించనున్నామని నెల్లూరు టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సోమశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు విద్యుత్ భవన్‌లో విలేకరులతో మంగళవారం ఆయన మాట్లాడారు. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు నిర్వహించనున్న కార్యక్రమంలో వినియోగదారుల నుంచి ఫిర్యాదులను స్వీకరించనున్నారని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పాస్టర్స్ ఫెలోషిప్ కార్యవర్గ ఎన్నిక



నెల్లూరు(బృందావనం): నీలగిరి సంఘంలోని హెబ్రోన్ బిలీవర్స్ చర్చిలో జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. వైస్ ప్రెసిడెంట్ రెవరెండ్ కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బాప్టిస్ట్ చర్చి డొనీహాల్ పాస్టర్ రెవరెండ్ శ్యామ్‌సన్‌కుమార్ వాక్యోపదేశం చేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఫెలోషిప్ అధ్యక్షుడు రెవరెండ్ సాల్మన్ ప్రకటించారు. పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షుడిగా శరత్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా డేవిడ్ దయాసాగర్, సహాయ కార్యదర్శులుగా స్టాన్లీ, జాషువా, రామారావు, కోశాధికారిగా భాస్కరయ్య, సభ్యులుగా సురేష్, అబ్రహం, మేజర్ లూథర్ శామ్యూల్ ఎన్నికయ్యారు.

డిజిటల్ చెల్లింపులపై ప్రత్యేక దృష్టి


పీఓఎస్ యంత్రాలను అందజేస్తున్న సుస్మితారెడ్డి

నెల్లూరు(పొగతోట): పంచాయతీల్లో పన్నులను డిజిటల్ విధానం ద్వారా చెల్లించేలా అవగాహన కల్పించాలని డీపీఓ సుస్మితారెడ్డి పేర్కొన్నారు. డిజిటల్ చెల్లింపులపై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమాన్ని నగరంలోని జెడ్పీ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అన్ని గ్రామ పంచాయతీల్లో డిజిటల్ చెల్లింపులు జరిపేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు. అనంతరం పీఓఎస్ యంత్రాలను పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు.

బాల్య వివాహాల నిరోధానికి చర్యలు


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న హరినారాయణన్ తదితరులు

• కలెక్టర్ హరినారాయణన్

నెల్లూరు(దర్గామిట్ట): జిల్లాలో బాల్య వివాహాలను నిరోధించేందుకు క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ .హరినారాయణన్ ఆదేశించారు. బాల్య వివాహాల నిరోధంపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని కలెక్టరేట్లోని ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బాల్య వివాహాలను నిరోధించేందుకు ప్రభుత్వం తాజాగా జీఓ నంబర్ 31, 39 ద్వారా మార్గదర్శకాలను జారీ చేసిందన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని.. గ్రామ, వార్డు స్థాయి నుంచి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు బాల్య వివాహాలను నిరోధించేందుకు కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో కొన్ని బాల్య వివాహాలు ప్రభుత్వ దృష్టికి రాకుండానే జరిగిపోతున్నాయన్నారు. చదువుకోని తల్లిదండ్రులు, పేదలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు బాల్య వివాహాలపై మొగ్గుచూపుతున్నాయని పేర్కొన్నారు. అనంతరం బాల్య వివాహాల నిరోధానికి సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ తదితరులు ఆవిష్కరించారు. కమిషనర్ వికాస్ మర్మత్, డీఆర్వో వెంకటనారాయణమ్మ, ఆర్డీఓ మలోల, డీఆర్డీఏ, మెప్మా, ఐసీడీఎస్ పీడీలు సాంబశివారెడ్డి, రవీంద్ర, హేనాసుజన్, డీపీఓ సుస్మిత, డీఎంహెచ్‌ఓ పెంచలయ్య, సోషల్ వెల్ఫేర్ డీడీ రమేష్, జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి విజయ్ వినీల్‌కుమార్, చైతన్యజ్యోతి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు శ్రీనివాసరావు, డీసీపీఓ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అధికారులకు ప్రశంసపత్రాలు


ప్రశంసపత్రాలను అందుకుంటున్న నెల్లూరు రూరల్, నవాబుపేట, వేదాయపాళెం ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాసులురెడ్డి, బాబీ, నారాయణ

నెల్లూరు(క్రైమ్): విధి నిర్వహణలో ప్రతిభ చూపిన పోలీస్ అధికారులను ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి అభినందించి ప్రశంసపత్రాలను అందజేశారు. నగరంలోని ఉమేష్‌చంద్ర మెమోరియల్ కాన్ఫరెన్స్ హాల్లో నేర సమీక్ష సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. గత నెల్లో కేసుల ఛేదన, నిందితుల అరెస్ట్, కేసుల పెండెన్సీ తగ్గింపు, తదితరాల్లో ప్రతిభ చూపిన ఉదయగిరి సీఐ గిరిబాబు, నెల్లూరు రూరల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులురెడ్డి, ఆత్మకూరు సీఐ వేణు, కావలి రెండో పట్టణ ఇన్‌స్పెక్టర్ సుధాకర్, వేదాయపాళెం, నవాబుపేట ఇన్‌స్పెక్టర్లు నారాయణ, బాబీ తదితరులకు ప్రశంసపత్రాలను అందజేశారు.

బాక్సింగ్ జట్టుకు కోచ్‌గా విశ్వనాథ్



నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): నేషనల్ గేమ్స్‌లో రాష్ట్ర బాక్సింగ్ జట్టుకు కోచ్‌గా నెల్లూరు క్రీడాప్రాధికార సంస్థకు చెందిన విశ్వనాథ్ ఎంపికయ్యారని డీఎస్‌ఏ చీఫ్ కోచ్ యతిరాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గోవాలో ఈ నెల 25 నుంచి నవంబర్ తొమ్మిది వరకు నిర్వహించనున్న జాతీయ క్రీడల్లో రాష్ట్ర బాక్సింగ్ జట్టుకు కోచ్‌గా ఆయన ఎంపిక కావడంపై ఆనందం వ్యక్తం చేశారు. కాగా విశ్వనాథ్‌కు పలువురు అభినందనలను తెలియజేశారు.

లేళ్ల అప్పిరెడ్డికి సన్మానం

నెల్లూరు(వీఆర్సీసెంటర్): శాసనమండలిలో చీఫ్ విప్‌గా నియమితులైన లేళ్ల అప్పిరెడ్డిని నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీనివాసరావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరి రత్నం మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన్ను సత్కరించి శుభాకాంక్షలను తెలియజేశారు. నేతలు రమణరాజు, కోటి, శంకర్, పెంచలయ్య, శ్రీనివాసులు, కుమార్, శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో గృహ రుణాలపై సమీక్ష

నెల్లూరు(బారకాసు): కార్పొరేషన్ పరిధిలో కేటాయించిన టిడ్కో గృహాలకు సంబంధించిన రుణాల మంజూరు పురోగతిపై కమిషనర్ వికాస్ మర్మత్ సమీక్షించారు. వెంకటేశ్వరపురం, అల్లీపురం, అక్కచెరువుపాడు, కల్లూరుపల్లి ప్రాంతాల్లోని గృహాలకు రుణ మంజూరు, తదితరాలపై హౌసింగ్, మెప్మా, నగరపాలక సంస్థ హౌసింగ్ విభాగాధికారులతో సమీక్ష సమావేశాన్ని కార్పొరేషన్ కార్యాలయంలోని అబ్దుల్ కలామ్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించారు.

• నగరపాలక సంస్థ పరిధిలో ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రణాళికబద్ధంగా నిర్వహిస్తున్నామని కమిషనర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. ఓటర్ల జాబితా సవరణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నగరపాలక సంస్థ కార్యాలయంలోని తన చాంబర్‌లో కమిషనర్ నిర్వహించారు. వివిధ పార్టీలకు చెందిన శ్రీరామ్, నవీన్‌కుమార్, భువనేశ్వరిప్రసాద్, రామరాజు పాల్గొన్నారు.